31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శుక్రవారం 19 జూన్ 2026 పేజీలు : 8

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలి

**◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తుమ్మెనాల గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పర్యావరణం బాగుంటే సకాలంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండుతాయని పర్యావరణ లోపంతోనే ప్రకృతి విపత్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న వేడి పర్యావరణ లోపంతోనే తలెత్తుతుందని



మొక్కలు నాటి వాటిని పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుంబించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనభట్ల దినేష్ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగు

**◆ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 18 :** కోరుట్ల నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కృషితో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం రూ.4 కోట్ల 47 లక్షల నిధులు మంజూరయ్యాయి. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం గ్రామాలు పట్టణ ప్రాంతాల్లో మురుగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం లక్ష్యంగా ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే సంజయ్ నిరంతరం సమన్వయం చేస్తూ నిధుల సాధనకు ప్రత్యేక కృషి చేశారు. మంజూరైన నిధులతో నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు



అందించనున్నారు. ఈ పనులు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే మురుగు నీటి సమస్యలు కూడా తగ్గే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, "కోరుట్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు.

## నీట్ 2026 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు





### కలెక్టర్ కుమార్ దీపక్

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 18 :** నీట్-2026 పరీక్ష రెండవసారి నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గతంలో జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీక్ కారణంగా ప్రభుత్వం ఈనెల 21వ తేదీన నీట్ పరీక్షను తిరిగి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 1204 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజీవ్ నగర్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల-జూనియర్ కళాశాల, జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.రామగుండం సి పి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం -2లో

## సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం

**◆ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 18 :** సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమని జగిత్యాలఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును, సమాజ శ్రేయస్సును తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో వాటి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈనెల26న నిర్వహించ నున్న "యాంటీ డ్రగ్స్ 3కే రన్" పోస్టర్ ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువతనుమాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్క శాఖ లేదా సంస్థ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాల సమిష్టి కృషితోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని, ఈ దిశగా ఐఎంఏ జగిత్యాల చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు,యువత పెద్దసంఖ్యలో యాంటీ డ్రగ్స్ 3కే రన్లో పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు."లీవ్ స్ట్రాంగ్-స్టేఫ్రీ-స్టేటూ నో డ్రగ్స్"అనే నినాదంతో నిర్వహించనున్న ఈ యాంటీ డ్రగ్స్ 3కే రన్ యువతలో ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్పరిణామాల పై విస్తృత అవగాహన పెంపొందించ నుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, డా. గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చింతా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

**◆బిఎల్‌ఓలు తమ విధుల ను జాగ్రత్తగా నిర్వహించాలి**

**◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 18 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ ఎన్నికల ప్రక్రియను అధికారులు , బిఎల్‌ఓలు అత్యంత బాధ్యతాయుతంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించిన బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌ఓలు) శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌ఓల పాత్ర అత్యంత కీలకమని, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు.ఇంటింటి సర్వే సందర్భం గా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని, ఓటరు జాబితాల నాణ్యతను 2లో

## ఈ నెల 20న మంచిర్యాలలో జాబ్ మేళా

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,జూన్ 18 :** మంచిర్యాలలోని ఐటీఐ క్యాంపస్లో ఈ నెల 20న ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి రవికృష్ణ గురువారం తెలిపారు. ఐటీఎం స్కిల్ అకాడమీలో 100సేల్స్ రిలేషన్షిప్ మేనేజర్ పోస్టులు ఉన్నాయన్నారు.డిగ్రీ,పీజీ పూర్తి చేసిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 18 :** వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను గ్రామసర్పంచ్ కొలిపాక రజిత సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన సీసీ రోడ్డు పనులు మంజూరు కావడంలో సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉప సర్పంచ్ అర్సం శ్రీనివాస్, వార్డు సభ్యులు కర్రె నాని,ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిపై ఆధారాలులేని ఆరోపణలు తగవు

**-ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అందే పరశురాములు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 18 :** మంత్రి అడ్లూరి లక్ష్మణ్పై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు అందే పరశురాములు అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులపై విమర్శలు చేసే సమయంలో వాస్తవాలు,ఆధారాలు ఉండాలని పేర్కొన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేయడం వల్ల ప్రజల్లో గందరగోళం ఏర్పడుతుందని అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని,ఆయనపై అసత్య ప్రచారం చేయడం సరికాదని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు హుందాగా వ్యవహరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.నిజాలు, ఆధారాల ఆధారంగానే విమర్శలు చేయాలని,వ్యక్తిగత దూషణలు,నిరాధార ఆరోపణలకు రాజకీయాల్లో స్థానం లేదని అందే పరశురాములు పేర్కొన్నారు.ప్రజలు వాస్తవాలను గుర్తించే స్థాయిలో ఉన్నారని, అసత్య ప్రచారాలను నమ్మరని ఆయన అన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

**మొదటి పేజీ తరువాయి...**



మెరుగుపరచడంలో బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, రామచందర్, ఎంపిడివో, శ్రీకాంత్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలిసి చేసిన తప్పా.. కాసుల కక్కుర్తా..?

**-ఎటూ తేలని పరకాల తహసీల్దార్ అక్రమ భూ మ్యూటేషన్..!**

**-వివాదాస్పద భూమిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి చేతులు దులుపుకున్న అధికారులు**

**-తప్పు రుజువైనా తహసీల్దార్‌పై చర్యలకు వెనకాడుతున్న ఉన్నతాధికారులు**

**-న్యాయం కోసం కలెక్టరేట్ మెట్లెక్కిన మాదారం బాధితులు**



**చురకలు ప్రతినిధి,పరకాల జూన్ 18 :** హనుమకొండ జిల్లా పరకాల మండలంలో జరిగిన అక్రమ భూ మ్యూటేషన్ వ్యవహారం ఇప్పుడు రెవెన్యూ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. కోర్టు కేసులో ఉన్న భూమికి నిబంధనలను బేఖాతరు చేస్తూ పట్టాలు జారీ చేయడం వెనుక సదరు అధికారిణి 'తెలిసి తప్పు చేశారా..?' లేక 'కాసుల కక్కుర్తితో' ఈ పనికి ఒడిగట్టారా..? అనే ప్రశ్నలు వినవస్తున్నాయి. ఈ దందాపై పత్రికల్లో కథనాలు రావడం, బాధితులు సైతం న్యాయం కోసం నిలబడటంతో ఉన్నతాధికారులు సదరు సర్వే నంబర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టినప్పటికీ.. అసలు సూత్రధారిపై చర్యలు మాత్రం ఎటూ తేలకుండా సాగుతుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మాదారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 665లో గల 16 గుంటల భూమిపై కోర్టులో కేసు నడుస్తోంది. ఈ భూమిపై ఎలాంటి మ్యూటేషన్లు చేయవద్దని బాధితులు గత మార్చి నెలలోనే పరకాల తహసీల్దార్‌కు రాతపూర్వక ఆధారాలతో ఫిర్యాదు చేశారు. చట్ట ప్రకారం కోర్టు వివాదంలో ఉన్న భూమి జోలికి వెళ్లకూడదు. కానీ, ఇక్కడి రెవెన్యూ అధికారిణి బాధితుల అర్జీని పూర్తిగా పక్కనబెట్టేశారు. తెరవెనుక నడిచిన 'ముడుపుల' మాయాజాలంతో ఆ 16 గుంటల భూమిని ఇద్దరు వ్యక్తులకు చెరో 8 గుంటల చొప్పున అక్రమంగా మ్యూటేషన్ చేసి, కొత్త పాస్ పుస్తకాలు కూడా జారీ చేశారనే ఆరోపణలు తీవ్ర సంచలనం రేపాయి.

**బాధితుల ఆందోళన.. తూతూమంత్రంగా బ్లాక్ లిస్ట్!**

అధికారుల నిర్వాకంతో దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిన బాధితులు.. చివరకు తహసీల్దార్ కార్యాలయం ముందే ఆందోళపకు దిగారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్‌లోనూ తమ ఆవేదనను వెళ్లగక్కారు. ఈ వ్యవహారం రచ్చకావడంతో, ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యల పేరిట సదరు సర్వే నంబర్‌ను 'బ్లాక్ లిస్ట్‌లో' పెట్టినట్లు సమాచారం. తద్వారా అక్కడ తప్పు జరిగిందనే విషయాన్ని ఉన్నతాధికారులు పరోక్షంగా ఒప్పుకున్నట్లయింది.

**అధికారిపై యాక్షన్ ఏది..? ఎందుకీ తాత్సారం..?**

అక్రమ మ్యూటేషన్ జరిగిందని అంగీకరిస్తూ భూమిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన జిల్లా యంత్రాంగం.. ఆ అక్రమాలకు ప్రధాన కారకురాలైన పరకాల తహసీల్దార్‌పై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ?భూమిని బ్లాక్ లిస్ట్‌లో పెడితే బాధితులకు పూర్తి న్యాయం జరిగినట్లా..?నిబంధనలకు విరుద్ధంగా జారీ అయిన ఆ పాస్ పుస్తకాలను రద్దు చేశారా లేదా..? ?తప్పు చేసిన అధికారిణిని వెనకేసుకొస్తున్న ఆ 'అదృశ్య హస్తం' ఎవరిది..? ఇప్పుడు కలెక్టరేట్ వర్గాల్లో ఇదే ప్రశ్నలు హాట్ టాపిక్‌గా మారాయి. ఏదిఏమైనప్పటికీ ఈ వ్యవహారంలో గుట్టు రట్టు కావాల్సిందేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## నీట్-2026 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి....**

జరిగిందని చెప్పారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నాపత్రాల తరలింపు, భద్రపరచడం అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నీట్ పరీక్షను సురక్షితమైన, భద్రత చర్యల మధ్య పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత అలీ లతో కలిసి నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ కుమార్ దీపక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కిట్లు, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియామకం అంశాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద అభివృద్ధి పనులు జరుగుతున్నందున పోలీస్ బందోబస్తు పెంచాలని తెలిపారు. పరీక్ష నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పరీక్ష కేంద్రం లోనికి మొబైల్, డిజిటల్ పరికరాలు ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించ కూడదని, పరీక్ష జరుగు సమయంలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్.టి.సి. ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలకు పరీక్ష సమయంలో బస్సులు నడిపించాలని, పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## మెరుగైన వైద్యం అందించాలి

**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, జూన్ - 18 :** పానీ పూరి తిని అస్వస్థతకు గురైన పిల్లలు, పెద్దలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో పానీపూరి తిని దాదాపు 30 మంది పిల్లలు, తొమ్మిది మంది పెద్దలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ సందర్భంగా వారిని గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరామర్శించారు వారందరినీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి భారీ నిధులు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్, 18 :** కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం అభివృద్ధి పనుల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.6.14 కోట్ల నిధులను మంజూరు చేయించడంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు కీలకపాత్ర పోషించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రవాణా పారిశుధ్య వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిధులను మంజూరు చేయించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుండగా ఆ దిశగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా జువ్వాడి నర్సింగ్ రావు గుర్తింపు పొందుతున్నారు. గ్రామాల అభివృద్ధే ప్రజల సంక్షేమానికి పునాది అనేభావనతో చేపడుతున్నచర్యలు నియోజక వర్గ అభివృద్ధికి దోహదపడుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిసి కార్యదర్శి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 18 :** మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన దేవనవేనా కుమార్ - స్వరూప దంపతుల పుత్రిక నిహారిక నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా డిసిసి కార్యదర్శి బుద్ధాసి బుచ్చన్న పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, నిహారిక భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి,జీవితంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాయ కొమురయ్య,స్వరూప, చెందు,ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# ఖమ్మంలో పర్యటించిన ధర్మపురి కౌన్సిల్ సభ్యులు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల తో గురువారం ధర్మపురి కౌన్సిల్ సభ్యులు ఖమ్మంలో పర్యటించారు. ధర్మపురి మున్సిపాలిటీ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన, వైస్ చైర్పర్సన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, శానిటరీ ఇన్స్పెక్టర్ లు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లో పర్యటించారు. ఖమ్మం నగరంలోని ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్టేజ్ మేజన్మెంట్) ప్రాసెసింగ్ ప్లాంట్లను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న శాయ విధానాలను పరిశీలించారు. డంపింగ్ ప్రక్రియ కాకుండా చెత్తను మూలం వద్దనే వేరు చేసి, ప్రాసెసింగ్ ద్వారా రీసైక్లింగ్ మరియు బయో మైనింగ్ పద్ధతుల ద్వారా ఆర్ఎఫ్ (రెఫ్యూస్ డైర్వెర్డ్ ఫ్యూల్), ఇనర్ట్ వ్యర్థాలు మరియు బయోసాయిల్ రూపంలో విలువైన ఉత్పత్తులుగా మార్చడం జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. అదేవిధంగా, లకారం చెరువు వద్ద చేపట్టిన సిటీ బ్యూటిఫికేషన్ అభివృద్ధి పనులు, రైతు బజార్, స్ట్రీట్ వెండర్ జోన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించి వాటి నిర్వహణ విధానాలను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, సంబంధిత అధికారులు మరియు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ లు ఘన వ్యర్థాల నిర్వహణలో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను వివరించారు. ధర్మపురి మున్సిపాలిటీలో కూడా శాయ ఘన వ్యర్థాల నిర్వహణతో పాటు పట్టణ సుందరీకరణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి చర్యలు చేపడతామని ధర్మపురి మున్సిపాలిటీ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్, పవన్ వాంకుడోత్ విజయ, జింజర్ కానీ సువర్ణ, వీర వేణి నాగలక్ష్మి, సంగి ఆనంద్ జక్కు పద్మ సుక్క సంధ్య చీపిరిశెట్టి రాజేష్, ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 18 :** కోరుట్లపట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో బజాజ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. శిక్షణ అనంతరం సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అపాయింట్ మెంట్ లెటర్లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలకు సంబంధించిన అంశాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్ర మాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. అపాయింట్ మెంట్ లెటర్లు అందుకున్న విద్యార్థులను ఎమ్మెల్యే సంజయ్ అభినందిస్తూ, కృషి నైపుణ్యాలతో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు ఉద్యోగ నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్, అధ్యాపకులు, శిక్షణ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్సు చెక్కుల పంపిణీ

## -ఇద్దరు మృతుల కుటుంబ నామినిలకు అందచేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దశిడి గ్రామంలో గురువారం ప్రధానమంత్రి ఇన్సూరెన్సు తీసుకుని దురదృష్టవషాత్తు మరణించిన కాయిపెల్లి రాధ , ధ్యానవేణి కొండన్నలు మృతిచెందారు. నామినీలకు ఒక్కొక్కరికి రుపాయలు 2 లక్షల రూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యుల కాయిపెల్లి దిలీప్, ధ్యానవేణి పద్మ కి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గోపిక్రిష్ణ అందజేశారు. అనతరం మేనేజర్ మాట్లాడుతూ ప్రజలందరు మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేద ప్రజలకోసం ప్రవేశ పెట్టిన పియం జెజె బి వై, పియంఎస్‌బివై పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్ బిఐ కౌన్సిలర్ రాజేష్ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పతకాలన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. గ్రామసర్పంచ్ కల్లెడ గంగాధర్ మాట్లాడుతూ కుటుంబ పెద్ద మరణించినపుడు ఆ కుటుంబం ఆర్థికంగా నష్టపోకుండా ఆ కుటుంబానికి ఈ ప్రభుత్వ ఇన్సూరెన్సు స్కీమ్‌లు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గోపి క్రిష్ణ, సర్పంచ్ కల్లెడ గంగాధర్, ఉప సర్పంచ్ తెడ్డు రాజారెడ్డి, కార్యదర్శి నిరోషా మేడం ,హెల్త్ ఆఫీసర్ రూపేష్, పురుషోత్తం సర్, ఆర్ బి ఐ విఐడియస్ కౌన్సిలర్లు రాజేష్, రజిని, సౌమ్య, బీజేపీ నాయకులు దాసరి రాజేందర్, భాశెట్టి రాజేందర్ రతన్, గంగాధర్, గాయిత్రి, వనిత గార్లు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** ధర్మపురి పట్టణానికి చెందిన కొనపర్తి పద్మ, సంగి సత్తెమ్మ, జీదుల రాజన్న, ఎర్రోజుల గంగమ్మ ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మాజీ మంత్రి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్, సంగి శేఖర్ తదితరులు ఉన్నారు కార్యకర్తలు ఉన్నారు.



# దేవాలయాల కమిటీ చైర్మన్‌కు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దేవలయాల కమిటీ చైర్మన్ గా ఎన్నికైన యువ న్యాయవాది కోటగిరి కిరణ్‌ను గురువారం గ్రామంలోని గ్రామ కళవేదిక ప్రాంగణంలో నాయకులు సున్నం సత్యం, దోనికెన నారయణలు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు కోటగిరి రమేష్, ఎడిపెల్లి మురళి, బస సోమయ్య, సున్నం రాకేశ్, పోన్నం గణేష్, చిట్యల రాజు, సెరిసెల మహేష్, కోత్తురి సుధకర్ పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, జున్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకోండ యం పి పీ యస్ పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగింది. సర్పంచ్ పొనకంటి వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యా ప్రయాణానికి శు భారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యకు అధిష్ఠాన దేవత అయిన శ్రీ సరస్వతి దేవి ఆశీస్సులు ప్రతి విద్యార్థిపై ఉండాలని, చిన్నారులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు తమ కుటుంబానికి, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. అక్షరాభ్యాసం అనేది కేవలం అక్షరాలు దిద్దడం మాత్రమే కాదు, జ్ఞాన ప్రపంచంలోకి వేసే తొలి అడుగు అని పేర్కొన్నారు. ఈ చిన్న అడుగులే భవిష్యత్తులో గొప్ప విజయాలకు బాటలు వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటుబుక్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ , తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫకీర్ కోండాపుర్‌లో గ్రామదేవతలకు పూజలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, జున్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని పకీరు కొండాపూర్ గ్రామంలో గురువారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ ,ఐదు చేతుల పోచమ్మ గ్రామ దేవతలకు పుజలు నిర్వహించారు. ఈసందర్భంగా గంగపుత్ర సంఘగొల్లంతో వెళ్ళి వర్షాలు సంవృద్ధిగ కురవలని కోరుతు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఎల్ల శ్రీనివాస్, పకీర్ కొండాపూర్ గంగపుత్ర అధ్యక్షులు తోకల సురేష్, తోకల సుదర్శన్ సభ్యులు పాల్గొన్నారు.

# గోదాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 18 :** సహకార శాఖ ఆధ్వర్యం లో తలపెట్టిన యాభై వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అవసర మైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఐదో జిల్లా సహకార అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లా ధాన్యం సేకరణ లో తెలంగాణ రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందన్నారు. పెరుగుతున్న ధాన్యం సేకరణ కు అనుగుణంగా గోదాముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటా మన్నారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు వద్ద సహకారశాఖ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణానికి ఇప్పటికే భూమి కేటాయింపు చేశామన్నారు.మిగతా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించారు.అదే విధంగా సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణను వెంటనే చేపట్టాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జిల్లా సహకార అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత,జిల్లా సహకార అధికారి సిహెచ్.మనోజ్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వాణాధికారి సత్యనారాయణరావు,నాబార్డ్ డిడిఎం, రెడ్కో అధికారి లక్ష్మి కాంతరావు,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి నవీన్ కుమార్,లక్ష్మి నారాయణ,జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్,జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే వ్యాధుల నియంత్రణ సాధ్యం

**-మెట్‌పల్లి మండల వైద్యాధికారి డా.అల్లాల అంజిత్ రెడ్డి**

**-ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలని పిలుపు**



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 18 :** మెట్‌పల్లి మండలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వెక్టర్ జనిత దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ,నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మండల వైద్యాధికారి డా.అల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించ బడింది.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ రామకృష్ణ, మండల పంచాయతీ అధికారి ఎంపీవో ప్రదీప్,సబ్ యూనిట్ అధికారి విలాయత్ బేగ్,హెల్త్ ఎడ్యుకేటర్ రమేష్ లతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతి శుక్రవారం 'డ్రై డే' నిర్వహించాలని, సమావేశంలో భాగంగా గ్రామాలు అలాగే పట్టణ ప్రాంతాల్లో దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉన్న నిల్వ నీటి వనరులను వెంటనే గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి శుక్రవారం తప్పనిసరిగా "డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహించాలని,ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్ణయించారు. లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రినకి రావాలని డా.అంజిత్ రెడ్డి అన్నారు.డెంగ్యూ, మలేరియా వంటి మహమ్మారుల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం అన్నారు.జ్వరం, ఒంటినొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి.ఆశా కార్యకర్తలు నిరంతరం ఇంటింటి సర్వేలు నిర్వహిస్తూ,జ్వర బాధితులను గుర్తించి వారికి తక్షణ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి.

**పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యం..**

ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలు పారిశుద్ధ్య కార్యక్రమా లను క్రమం తప్పకుండా నిర్వహించాల ని సూచించారు.గ్రామాల్లో చెత్త తొలగింపు,మురుగు కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఎంపీఓ ప్రదీప్ మాట్లాడుతూ..గ్రామస్థాయిలో ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం వెక్టర్ జనిత వ్యాధుల నివారణకు సంబంధించి వైద్య,పంచాయతీ రాజ్ తదితర వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి,మెట్‌పల్లి మండలాన్ని వ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.



# రైతులు ఇంటి నుండే యూరియా పొందాలి

**-ఇబ్రహింపట్నం వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (18) :** రైతులు ఇంటి నుండే యురియా పోందాలని జగిత్యాల ఇబ్రహింపట్నం వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా ఎఓ గురువారం మాట్లాడుతూ  మండలంలో యూరియా బుకింగ్ యాప్ విజయవంతంగా అమలవుతూ రైతులకు సులభమైన, పారదర్శకమైన యూరియా పంపిణీ వ్యవస్థను అందిస్తోంది. రైతులు ఇంటి నుంచే లేదా వ్యవసాయ శాఖ సిబ్బంది, డీలర్లు, సహకార సంఘాల సిబ్బంది సహాయంతో యాప్‌లో యూరియాను బుక్ చేసుకుని, తమకు కేటాయించిన బుకింగ్ నంబర్ ద్వారా ఎంపిక చేసుకున్న డీలర్ కేంద్రంలో యూరియాను పొందుతున్నారు. మండలంలో ఇప్పటివరకు 1,547 మంది రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకుని 1,549 బుకింగ్స్ చేశారు. ఈ బుకింగ్స్ ద్వారా మొత్తం 4,872 యూరియా సంచులు బుక్ చేయబడగా, ఇప్పటికే 3,073 సంచులు రైతులకు విక్రయించబడ్డాయన్నారు.ప్రస్తుతం మండలంలో 8,200 యూరియా సంచులు అందుబాటులో ఉండగా, రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా కొనసాగుతోంది. యాప్ ద్వారా యూరియా పంపిణీ సజావుగా సాగుతుండటంతో రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. యూరియా అవసరమున్న రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ కోరారు.

## ఎల్వోసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 18 :** జగిత్యాల పట్టణ వాణినగర్ కు చెందిన రాపర్తి సత్యనారాయణ జీర్ణ వ్యవస్థ సంబంధిత సమస్య తో అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక స్థోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా 12 లక్షల రూపాయల ఎల్వోసి మంజూరు చేయించి నిమ్స్ ఆసుపత్రిలో సత్యనారాయణ కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్యులతో మాట్లాడి మెరు గైన చికిత్స అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట నరేందర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకే మా పిల్లలు




**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 18 :** ధర్మపురి మండలంలోని గాదేపల్లి లో ప్రైవేటు పాఠశాల కు తమ పిల్లలను పంపించాలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తీర్మానం చేశారు.మండల  పరిషత్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలో ముఖ్య సమావేశంలో సర్పంచ్  అల్పట్ల సురేష్ కొరగానే ప్రజలు ఊరు పై గౌరవంతో ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నా విద్యార్థులను మళ్లీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది.మన ఊరు మనబడి మన బాధ్యతగా తీసుకొని దాదాపుగా 30 మంది విద్యార్థులను ప్రైవేటు పాఠశాల నుండి మన గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన విద్యార్థుల తల్లిదండ్రులు సర్పంచ్ సురేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్

**-కూతురిని సర్కార్ పాఠశాలలో చేర్పించిన సర్పంచ్**



**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 18 :** బీర్పూర్ మండలంలోని నర్సింహులపల్లి గ్రామ సర్పంచ్ సృజన సుశీల్ తమ కూతురు ఎడ్ల వినూత్నను ప్రభుత్వ స్థానిక ఉన్నత పాఠశాల నర్సింహులపల్లిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై వివిధ కార్యక్రమాల ద్వారా వసతుల కల్పనపై ప్రత్యేక చొరవ చూపిస్తున్నందున తమ కూతురిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఇతరులను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా ప్రవేశాలకు కృషిచేస్తానని ఈసందర్భంగా సృజన సుశీల్ పేర్కొన్నారు.తమతో పాటు సుమారు 16మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం సమక్షంలో గురువారం ప్రవేశం పొందారని తెలిపారు.

# రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

**-సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే**
**-రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఎరువులను రాష్ట్ర రైతులకే వినియోగించాలి**
**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 18 :** హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో గురువారం రోజున ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు మాట్లాడుతూ... ఇక్కడ ఉత్పత్తి అవుతున్న యూరియా ఎరువులను మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు రవాణా చేయడం వల్ల తెలంగాణలో కొరుత ఏర్పడే అవకాశం ఉందన్నారు.ఏప్రిల్, మే మాసాలకు సంబంధించిన 47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇంకా రాష్ట్రానికి రావాల్సి ఉందని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు ఇద్దరు ఏనాడు పట్టించుకోలేదని విజయ రమణారావు గారు తెలిపారు. రైతు గోస పేరిట యాత్రలు చేసిన బిజెపి నేతలకు యూరియా సమకూర్చే ఆలోచన లేదన్నారు.రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నప్పటికీ రైతు సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.రైతు గోస ఏమో కాని.. బిజెపి నేతల గోసే చూస్తే జాలి వేస్తోందని చెప్పారు.గతంలో కేసీఆర్ సన్నవడ్లకు ఎన్నడు బోనస్ ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్ల కు ఇస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2 వేల కోట్ల బోనస్ రైతులకు చెల్లించడం జరిగిందని చెప్పారు. అలాగే, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను సేకరించడం జరిగిందని చెప్పారు. మార్క్ఫెడ్ ద్వారా 15లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను సేకరించినట్టు చెప్పారు. ప్రభుత్వానికి మక్కల కొనుగోలు వల్ల నష్టం వచ్చినప్పటికీ రైతుల కోసం భరించడం జరిగిందన్నారు.సన్నవడ్లకు మళ్లీ బోనస్ చెల్లించడం జరుగుతుంది అని స్పష్టం చేశారు. వరి పంట వేయవద్దని తమ ప్రభుత్వం ఏనాడు చెప్పలేదని, పంటల మార్పిడి వల్ల భూసారం పెరుగుతుందని అలాగే, పామాయిల్ తోటల పెంపకం లాభసాటి వ్యాపారం అని రైతులను చైతన్యం చేయడం జరిగిందని చెప్పారు. భవిష్యత్తు అవసరాల కోసం పామాయిల్ విత్తనాలను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా రాష్ట్రంలోని తోటల పెంపకం చేయాలని మాత్రమే రైతులకు చెప్పడం జరిగిందన్నారు. కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఇద్దరు పోటీపడుతున్నారని చెప్పారు.

# జిల్లాలో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

**-ఎల్లారెడ్డిపేట మండలంలో కిరాణా,పాన్ షాప్స్,బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు నిర్వహణ**
**-ఎస్ ఐ రాహుల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 18 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

# విద్యార్థుల ధృవపత్రాల జారీని 2-3 రోజుల్లో పూర్తి చేయాలి

**-డీఆర్వో స్వామికి, ఎంఐఎం నేతల వినతిపత్రం**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూన్ 18 :** విద్యార్థుల ప్రవేశాల సీజన్ సందర్భంగా అర్బన్, రూరల్, కొత్తపల్లి మండల తహసీల్దార్ (ఎంఆర్వో) కార్యాలయాల్లో ధృవపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, దరఖాస్తు చేసిన 2 నుండి 3 రోజులలోపు విద్యార్థులకు ధృవపత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎఐఎంఐఎం కరీంనగర్ టౌన్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) జె. స్వామికి గురువారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ జూన్, జూలై, ఆగస్టు నెలల్లో విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు కుల, ఆదాయ, నివాస, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ, గ్యాప్, ఇతర విద్యా సంబంధిత ధృవపత్రాల కోసం పెద్ద సంఖ్యలో రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.విద్యార్థుల అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ ప్రవేశాలు తదితర అవసరాల కోసం ఈ ధృవపత్రాలు అత్యవసరమని, జాప్యం కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అర్బన్, రూరల్, కొత్తపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, ధృవపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, దరఖాస్తు చేసిన 2 నుండి 3 రోజులలోపు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడం ద్వారా రెవెన్యూ శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో... ఎంఐఎం కో కార్పొరేటర్ ఇబ్రహీం, కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు ఆరిఫ్ అహ్మద్, లింగంపల్లి శ్రీను, కంటెస్టెడ్ కార్పొరేటర్లు అబ్దుల్ గఫార్, వాజిద్ అలీఖాన్, సురేష్, నాయకులు మేరాజ్, షాకిర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న బుగ్గలో కొబ్బరికాయల అమ్మకాల కోసం టెండర్



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 18 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో కొబ్బరికాయలు,ప్రసాదం,పూజా సామాగ్రి అమ్ముకొనుటకు ఈనెల 22న (సోమవారం) మధ్యాహ్నం ఒంటిగంటకు టెండర్ నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో గుర్రాల బాబు రెడ్డి తెలిపారు. టెండర్ లో పాల్గొనే వ్యక్తులు ముందుగానే రూ 10 వేల డిపాజిట్ సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్, సంతకం చేసిన రెండు బ్యాంకు చెక్కులు, రూ 100 విలువ గల బాండ్ పేపర్ సమర్పించి టెండర్ వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.హెచ్ పాటదారుడు ముందుగానే 50 శాతం సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## కన్నాల సర్పంచ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపల్



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 18 :** బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్ ప్రారంభించిన సందర్భంగా స్థానిక సర్పంచ్ నాతరి మల్లమ్మను గురువారం ప్రిన్సిపల్ సంజీవ్ ఆమె నివాసంలో కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ సంజీవ్ తో పాటు అకౌంటెంట్ ఉయ్యాల లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, సీనియర్ నాయకులు ఆసంపల్లి నరసయ్య, బండి లక్ష్మణ్ లు ఉన్నారు.

## మహిళల రక్షణకే షీ టీంలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 18 :** మహిళల రక్షణకే షీ టీం లో పనిచేస్తున్నాయని షీ టీం ఇన్చార్జ్ స్నేహలత అన్నారు. గురువారం రామగుండం సి.పిఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, సుల్తానాబాద్ మండలం మహిళా సమీక్య లోని వివో ఏమహిళలకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు చైల్డ్ సేఫ్టీ గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్సురించి ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏపిఎం కనుకయ్య మరియు షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక పాల్గొన్నారు.

# సిరిసిల్ల ఎన్పీడీసీఎల్ పరిధిలో 90వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

**-రైతులు సమృద్ధిగా పంటలు పండిస్తున్నారు**
**-రైతులు సర్వీస్ ఛార్జి కింద సంవత్సరానికి 365 రూపాయలు చెల్లించి ఎన్ పిడిసిఎల్‌కు సహకరించాలి**
**-టిజిఎన్‌పిడిసిఎల్ సి జి ఆర్ ఎఫ్ టూ చైర్మన్ చవాన్ జయవంత్ రావు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 18 :** సిరిసిల్ల ఎన్పీడీసీఎల్ పరిధిలో 90 వేల వ్యవసాయ కనెక్షన్ల ను వినియోగించుకొని రైతులు సమృద్ధిగా పంటలు పండిస్తున్నారనిటి జిఎన్‌పిడిసిఎల్ సిజిఆర్ఎఫ్ టూ చైర్మన్ చవాన్ జయవంత్‌రావు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాధు వెంకట్రెడ్డి ఫంక్షన్ హాల్లో గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట వీర్నపెల్లి ముస్తాబాద్ మండలాల విద్యుత్తు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక సిజిఆర్ఎఫ్ సెకండ్ సమావేశం గురువారం టిజిఎన్‌పిడిసి ఎల్‌సిజిఆర్ఎఫ్‌టూ చైర్మన్ చవాన్ జయవంత్ రావు అద్యక్షతన జరిగింది. నాలుగు మండలాలకు చెందిన ఉద్యోగులు రైతులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజిఎన్‌పిడిసిఎల్‌సిజి ఆర్ ఎఫ్ టూ చైర్మన్ చవాన్ జయవంత్ రావు మాట్లాడుతూ అధికారులు సిబ్బంది గతంలో సెస్ పరిధిలో పనిచేశారు ప్రస్తుతం ఎన్ పీడీసీఎల్ లో కూడా మంచిగా పని చేస్తారన్నారు. మంచిగా రైతులకు కరెంటు ఇస్తున్నందున రోజుకు ఒక రూపాయి చొప్పున కస్టమర్ పేరు తెలియడం కోసం ప్రతిసంవత్సరం రైతులు సర్వీస్ ఛార్జి కింద సంవత్సరానికి 365 రూపాయలు చెల్లించి ఎన్ పిడిసిఎల్ కు సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నందని అన్ని గ్రామాల్లో 24 గంటల కరెంటు ఇవ్వటానికి ట్రై చేస్తామన్నారు.ఎంపీడీసీఎల్ 11 విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేశారని ఇంకా 5000 విద్యుత్ పోల్స్ అవసరం ఉందని ఫోల్స్ తయారవ్వటం ప్రాబ్లంగా ఉందని ఇప్పటికే ఫోల్సు మెటీరియల్స్ ట్రాన్స్ఫార్మర్లు చాలా ఉన్నాయని ఉద్యోగులు సిబ్బంది చెబుతున్నారని ఆయన చెప్పారు.అదిలాబాదు జిల్లాలో 30 వేలు నిర్మల్‌లో 70000 సిరిసిల్లలో 90వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు పనిచేస్తున్నాయన్నారు, రైతులకు ఇబ్బందులు కలగకుండా నెలకు రెండు మూడుసార్లు సీఎండీ సిరిసిల్లలో పర్యటించి వెళ్తుతున్నారని దీంతో మెరుగైన విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు.నాలుగు మండలాల విద్యుత్తు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఉద్యోగులు సిబ్బంది 100%మంది పాల్గొంటే రైతులు 25శాతం మాత్రమే పాల్గొన్నారని దీనికి ఉద్యోగులు సిబ్బంది ఆయా మండలాల రైతులకు సమావేశం గురించి తెలియజేయకపోవడం వల్ల ప్రచారం కల్పించకపోవడం వల్ల రైతులు పాల్గొనలేక పోయారని సమస్యలు పరిష్కరించుకోలేకపోయారని భారతీయ కిసాన్ సంఘ రాష్ట్ర ప్రతినిధి ద్యాప దేవయ్యలు తిమ్మాపురం సర్పంచ్ అందే సుభాష్‌లు ఆరోపించారు.తమ గ్రామం లో విద్యుత్ 33/11 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయాలని అక్కపెల్లి సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు,బి జె పి రాష్ట్ర నాయకులు కంచర్ల పర్ష రాములు, బొప్పాపూర్ సర్పంచు ఇల్లందుల గీతాంజలి ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డిలు దండు శ్రీనివాస్ తమ గ్రామంలో లూజ్ విద్యుత్ లైన్లను సరిచేయాలని విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని చైర్మన్‌కు వినతి పత్రాలు సమర్పించారు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అనుమతులు లేకుండా విద్యుత్‌ట్రాన్స్ఫార్మర్ పై విద్యుత్తును అక్రమంగా వాడుతూ క్వారీ నిర్వహిస్తున్న వ్యక్తి పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ధ్యాప దేవయ్య చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా టిజిఎన్‌పిడిసి ఎల్‌సిజిఆర్ఎఫ్ టూ చైర్మన్ చవాన్ జయవంత్‌రావును టి జి ఎన్ పి డి సి ఎల్ ఫైనాన్స్ మెంబర్ సత్యనారాయణ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ వేణుమాధవ్ డి ఈ అంజయ్య ఎడి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పేట ఎస్సై2 సయ్యద్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు వివిధ పార్టీల నాయకులు ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ గంభీరావుపేట ఏఈలు రాకేష్ రెడ్డి విష్ణు తేజ ఆనంద్ లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ లైన్మెన్లు ప్రవీణ్ దేవయ్య మహేందర్ లక్ష్మిరాజం సెస్ సిబ్బంది,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామం

**-డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరం**
**-రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 18 :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాల ప్రారంభోత్సవనికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ..."నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారంతో జిల్లాలో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.నేరాల నియంత్రణ,నిందితుల గుర్తింపు, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆధునిక సాంకేతికతతో నేరాలను అరికట్టి నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి.**

జిల్లాలో డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు చేపడుతూ, యువతను మత్తు పదార్థాల దుష్ప్రభావాల నుంచి రక్షించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.డ్రగ్స్ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్లను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలు,వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

**రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి.**

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిచాలని ప్రజలకు సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిచమన్నారు.కోరుట్లపేట గ్రామంలో ఒక రోడ్డు ప్రమాదం జరగకపోవడం కోరుట్లపేట గ్రామ ప్రజల అవగాహనకు నిదర్శనంగా నిలిచిందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని ,రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దన్నారు.ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించ వచ్చని తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ రాహుల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బుగ్గ దేవాలయం వద్ద విద్యుత్ పునరుద్ధరణ



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 18 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఇటీవల గాలివాన దేవస్థానం విద్యుత్ స్తంభాలు విరిగిపోయి దేవస్థానానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సిబ్బంది, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు దూరం మహేష్, భావండ్లపల్లి భరత్ ల ద్వారా విషయం తెలుసుకున్న బెల్లంపల్లి మాజీ జెడ్పిటిసి కారుకూరి రామ్ చందర్ సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి కొత్తగా ట్రాన్స్ఫార్మర్ తో పాటు విద్యుత్ స్తంభాలను వేయించారు. గురువారం దేవస్థానం ప్రాంగణంలో బిగించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలించిన నాయకులు కారుకూరి రామ్ చందర్ త్వరితగతిన దేవస్థానానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ అధికారులను కోరారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల అందజేత



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,జూన్ 18 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థినిలకు బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్ పాఠ్యపుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభమైన వెంటనే ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేసిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు.విద్యార్థులు కూడా చదువులో రాణించి పాఠశాలకు,తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కవితక్క పబ్లిక్ మీటింగ్‌కు తరలివెళ్ళిన గంభీరావుపేట నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్క చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ అనంతరం పెద్ద ఎత్తున జరిగే పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొనేందుకు టిఆర్ఎస్ గంభీరావుపేట మండల టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కూర సురేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.టిఆర్ఎస్ పార్టీ గంభీరావుపేట మండల ఇంచార్జ్ కూర సురేష్ గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను సుమారు 150మంది కార్యకర్తలను వివిధ వాహనాలలో సిరిసిల్ల లో కవితక్క ఆధ్వర్యంలో జరిగే పబ్లిక్ మీటింగ్‌కు తరలించారు.

# ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 18 :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో గురువారం జి.యం.కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, తో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో పన్నూరు క్రాస్ రోడ్ నుండి ఓసిపి-1 ఫేస్-2వరకు రోడ్డు వేయడం, సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ నందు రెండు ఏసీలను,ఫిజియోథెరపీ రూమును ఏర్పాటు చేయడం,రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఉన్న యోగా మందిరం పై రేకులు మార్చి ఫ్లోర్ టైల్స్ వేయడం,ఓసిపి-1,ఓసిపి-2,ఏ ఎల్ పి లలో ఉన్నటువంటి స్క్రాప్‌ను సేల్ చేయడం,జీడీకే-10వ గని మూసి వేస్తున్నందుకుగాను అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఓసి -1, ఓసి -2లకు బదిలీ చేయడం,సీఎంపిఎఫ్ లో కొత్త విధానం 2018 నుండి పేమెంట్ టైటిల్స్ ఉంటేనే పెన్షన్ ఇస్తామని అంటున్నారని,వెంటనే పరిష్కారం చేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఇబ్బంది పడకుండా చూడడం,డంపర్లు,డోజర్లు, షావల్స్‌లలో ఉన్న పాత ఏసీలను మరమ్మతులు చేయడం వల్ల ఖర్చు ఎక్కువ అవుతుందని అయినా సరిగా పనిచేయడంలేదని కొత్త ఏసీలను అమర్చాలని,జీఎం కార్యాలయం, ఓసిపి-1,ఓసిపి-2,అడ్రియాల లాంగ్ వాల్‌లలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రికల్ వాహనాల కోసం చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయడం,ఓసిపి-2 ఉపరితల గని నుండి మెయిన్ రోడ్డు కు వెళ్లే రోడ్డుపై ఆర్ అండ్ బి వారిచే స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించడం,అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో గల ఆర్వో ప్లాంట్ను మరమ్మతులు చేయించడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు ఎ.రామారావు, తిరుపతి, సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస్ రావు, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫ్యాటింగ్, ఐ ఇ డిజియం బి.టి. మురళీ కృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, సిహెచ్పి డిజియం కాశీ విశ్వేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి.రామరావు, డివైపియం వంశీధర్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు టాస్కా ఆసరా

**-టాస్కా ఆధ్వర్యంలో వయోవృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన సదస్సు**



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 18 :** వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ (టాస్కా) అండగా నిలుస్తుందని రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. 15వ ప్రపంచ వృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కోరుట్లలోని అసోసియేషన్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 24 మంది సీనియర్ సిటిజెన్లను హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా మెమంటోలు, చట్టాలపై అవగాహన పుస్తకాలు అందించి పట్టు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్‌పల్లి ఆర్డీవో నర్సింహారావుల సహకారంతో వృద్ధుల సమస్యల పరిష్కారంలో జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం వేధించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించిన వారసులకు జైలు శిక్ష జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయని మోసపూరితంగా ఆస్తులు స్వాధీనం చేసుకుని పోషణ చేయకపోతే ఆస్తులను తిరిగి తల్లిదండ్రుల పేరుకు మార్చే అధికారాలు సంబంధిత అధికారులకు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారి వేతనంలో భాగాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెల్మల ప్రకాశ్‌రావు, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిన

# కలెక్టర్‌కు ఎంఐఎం నేతల కృతజ్ఞతలు




**చురకలు విలేకరి,కరీంనగర్, జూన్ 18 :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఓటర్లకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇటీవల ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో, ఆ విజ్ఞప్తికి వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినందుకు ఎంఐఎం కరీంనగర్ టౌన్ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు, కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను ఆయన అభినందించారు. ఓటర్ల వివరాల పరిశీలన, నమోదు, మార్పులు, సవరణలు మరియు ఇతర సందేహాలకు సంబంధించి జిల్లా స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందించి తక్షణ చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ కు ఎంఐఎం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కో కార్పొరేటర్ ఇబ్రహీం, కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు ఆరిఫ్ అహ్మద్, లింగంపల్లి శ్రీను, కంటెస్టేడ్ కార్పొరేటర్లు అబ్దుల్ గఫార్, సురేష్, నాయకులు మేరాజ్, వాజిద్ అలీఖాన్, షాకిర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ప్రోత్సాహకం అందజేత



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 18 :** టీజీఎంఎస్ మల్లాపూర్ కేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన మనాల రేవతికి రూ.10వేలు సర్పంచ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ సోమరెడ్డిలు ప్రోత్సాహకాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రతిభను అభినందిస్తూ ప్రోత్సాహకాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ సహకారం మరెందరో విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఆశిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఎం.భూమేష్ తో కలిసి పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 18 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డ్‌లో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గురువారం బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## పానీ పూరి సెంటర్లలో పరిశుభ్రత పాటించాలని సూచించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 18 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని పానీ పూరి సెంటర్లను నిర్వహించే యజమానులను గురువారం గ్రామపంచాయతీ కార్యాలయానికి పిలిపించి సెంటర్ల వద్ద పరిశుభ్రత పాటించాలని స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ సూచించారు. వినియోగించే నీరు శుభ్రంగా ఉండేలా చూడటంతో పాటు, వ్యర్థ జలాలు వెళ్ళిపోయే విధంగా సరైన ఏర్పాట్లు చేయాలని,ఈగలు, దోమలు వాల కుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే విధంగా పరిశుభ్రత లేకుండా నిర్వహిస్తున్న సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని,అవసరమైతే అలాంటి సెంటర్లను మూసివేస్తామని యజమానులను ఆయన హెచ్చరించారు.

# వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 18 :** మంచిర్యాల జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలోని అటవీ ప్రాంతంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, డి.సి.పి. ఎ. భాస్కర్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, తహసిల్దార్ సదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్, సర్పంచ్ విజయలక్ష్మిలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. 2026 వనమహోత్సవంలో జిల్లాకు కేటాయించిన 41 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను, ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్, సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి,రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు. రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని, జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**-కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 18 :** ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల,అదనప తరగతి గదుల నిర్మాణ పనులు,వంటశాల,స్టోర్ రూమ్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్,విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ,అదనపు గదులతో పాటు సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని,ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, నిత్యవసర సామాగ్రిని క్రమ పద్ధతిలో నిలువ చేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ-ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి అదనపు తరగతి గదుల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నీటి ట్యాంకులు,పైప్‌లైన్ నిర్మాణ పనులను బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, చైర్ పర్సన్ దావ స్వాతి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత 2.0పథకంలో పనులను వేగవంతం చేయాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని,ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించాలని తెలిపారు.ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కొరకు స్థలపరిశీలన చేశారు. అనంతరం రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిరుపేదల కొరకు చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# హుజురాబాద్‌లో మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల దీక్షలు

**-వేతనాలు పెంచాలని, పిఆర్సి ఇవ్వాలని కార్మికుల డిమాండ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 18 :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఇచ్చిన పిలుపు వరకు హుజురాబాద్ మున్సిపల్ ముందు మున్సిపల్ ఆఫీస్ ఎదుట కార్మికులు రెండు రోజుల రిలే నిరాహార దీక్షలను గురువారం ప్రారంభించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు ఈ దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు దుర్భర జీవితాన్ని కలుపుతున్నారని వారికిచ్చే వేతనాలు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ పిఆర్సి తక్షణమే ప్రకటించాలని ,కనీసవేతనంరూ.26వేలుగా నిర్ణయించి కేటగిరీల వారిగా వేతనాలు చెల్లించాలని కార్మికులకు పనిచేసే కాలం రోజుకు ఎనిమిది గంటలుగా చేయాలని, సెలవులు కూడా ఇవ్వాలని కోరారు. కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు,నివాస స్థలాలు మొదటి ప్రాధాన్యతగా కేటాయిం చాలని ,విలీన గ్రామాల కార్మికులకు పెండింగ్ వేతనాలు,సబ్బులు,బట్టలు, చెప్పులు, నూనె, ఆప్రాన్లు, మాస్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఏఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కార్మికులు మరణించిన వారికి దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎండీ అజ్జు, ప్రధాన కార్యదర్శి బోరగాల కుమార్, (రాజు) ఉపాధ్యక్షులు రాసపల్లి సరోజన, అన్నపూర్ణ, రాసపల్లి క్రాంతి కుమార్, కోశాధికారి రామగిరి సులోచన, సహాయ కార్యదర్శి రెంటాల రాజేశ్వరి, కొలుగూరి కుమార్,సభ్యులు కొండపర్తి కుమార్,రెంటాల భాగ్యం, మిడిదొడ్డి సుశీల,బోరగాల బందయ్య, ములుగు వినోద,బండస్వామి,కార్మికులు సంపత్, లక్ష్మి,జయ,అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫామ్‌లు
# ఆంగ్లంలోనూ ముద్రించండి



**-జిల్లా కలెక్టర్‌కు.. ఎంఐఎం నేతల విజ్ఞప్తి..**

**చురకలు ప్రతినిధి,కరీంనగర్ జూన్ 18 :** భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టినటువంటి ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి బిఎల్వోలు తీసుకొచ్చే ఎన్యుమరేషన్ ఫారాలు తెలుగు భాషతో పాటు ఆంగ్లంలోనూ ముద్రించి ఇవ్వాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌తో పాటు ఆ పార్టీ కార్పొరేటర్లు నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ను, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్యూమరేషన్ ఫారాలను కేవలం తెలుగుకు మాత్రమే పరిమితం చేయడం వలన, ముఖ్యంగా పట్టణ, సెమీ-అర్బన్ ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఓటర్లకు ఇబ్బందులు తలెత్తవచ్చని ఎంఐఎం నేతలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తెలుగులో అన్ని ఫారాలు ఉంటే ఉర్దూ మీడియం చదివిన వారికి అర్థం కాకుండా ఫారం నింపి ఇవ్వడంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతాయని ఇంగ్లీషులో ముద్రించి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం, కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్దుల్ గఫార్, సురేష్, వాజిద్ అలీఖాన్, అదలా సేవా సంస్థ బాధ్యులు ముజీబ్ అయూబ్, ఎహ్ తేషామ్, నాయకులు వలి, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక బస్ స్టాప్ ఉపయోగంలోకి తీసుకురావాలి



**చురకలు ప్రతినిధి, మంథని, జూన్ 18 :** నిరుపయోగంగా పక్కకు పడినటువంటి ఆధునిక బస్ స్టాప్ ను వెంటనే అధికారులు స్పందించి వేరే చోటుకు మార్చాలని వినియోగంలోకి తీసుకురావాలని బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు పిల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రయాణికుల సౌకర్యార్థం దాదాపు మూడు లక్షల వ్యయంతో నిర్మించినటువంటి ఆధునిక బస్‌స్టాప్ పట్టణంలోని పాత పెట్రోల్‌బంక్ చౌరస్తా వద్ద రోడ్డుపక్కన పడేసి నిరుపయోగంగా ఉందని,సంబంధిత అధికారులు స్పందించి వెంటనే దానిని ఉపయోగంలోకి తేవాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమీషనర్ ప్రజా అవసరమైనటువంటి బస్టాప్ లను వినియోగంలోకి తేవాలని ఆయన తెలిపారు.

## జడల సురేందర్‌ను సన్మానించిన పేర్కాశాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 18 :** పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జడల సురేందర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెరిక శ్యామ్ ఘనంగా సన్మానించారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) నాయకులు, పెర్క శ్యామ్ నూతనంగా పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన,పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ జడల సురేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారి నాయకత్వంలో మున్నూరు కాపు సంఘం మరింత బలోపేతం చెంది, సామాజిక అభివృద్ధి మరియు ప్రజా సేవలో విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.